కథ

# 'హిమపాతం

సాహిత్య ప్రకాశ్



ఆఫీస్‌లో తన క్యాబిన్‌లో కూర్చుని ముఖ్యమైన ఫైల్స్ పరిశీలిస్తోన్న వరుణ్ ఏకాగ్రత కోల్పోతున్నాడు. అతనికి అదే పనిగా హిమజ గుర్తుకొస్తోంది. జ్ఞాపకంలా మొదలైన హిమజ ఆంక్షల్లేని కాంక్షల్ని రగిలిస్తూ అతణ్ణి వివశుడ్ని చేస్తోంది. విరహుడ్ని చేస్తోంది. ఆ విరహ వేదన లోనే వెక్కిరిస్తున్నట్లు ఒంటరితనం.

మనసూ, తనవూ మదనకుతూహలంతో కదం తొక్కుతున్నాయి. కారణం...?! వేసవి సెలవులు రావడంతో హిమజ పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లింది. అప్పట్నుంచీ వరుణ్ పరిస్థితి ఇంతే... రాత్రిళ్లయితే అస్సలు నిద్ర పట్టడం లేదు. మంచం మీద అటూ ఇటూ పొర్లినా, బోర్లా పడుకుని గుండెలకి దిండుని హత్తుకున్నా, వెల్లకిలా పడుకుని సీలింగ్ వైపు చూస్తున్నా, సుఖ భోగాలందించే హిమజ లేదన్న, ఫీలింగ్... హిమజ ఊరెళ్ళి పట్టుమని పది రోజులు కూడా కాలేదు. అప్పుడే అంత ఉధృతంగా విరహ తాకిడిని అనుభవిస్తున్నాడు వరుణ్. మనసంతా వెలితిగా, రసరహితంగా ఉంది.

కుర్చీలోంచి నిరాసక్తంగా లేచి, నీరసంగా కిటికీ వైపు కదిలాడు. రెండో అంతస్తులో ఉన్న, తన ఆఫీసు గదిలోంచి క్రిందకి తొంగి చూశాడు. రోడ్డు మీద రకరకాల జంటలు రంగు రంగుల సీతాకోక చిలుకల్లా బైక్‌ల మీద ఉల్లాసంగా, ఉత్సాహంగా వెళ్తున్నాయి. భారంగా నిట్టూర్చాడు. ఆ నిట్టూర్పులోంచి పెళ్లికి ముందు, నిశ్చితార్థం అయ్యాక హిమజతో బైక్ మీద ప్రయాణం... వర్షం కురిసిన రాత్రి అనుభవం కళ్ల ముందు మెదిలాయి. మనసు గాల్లో తేలిపోతున్న అనుభూతి వరుణ్‌లో.

***

నిశ్చితార్థం అంటే సగం పెళ్లయినట్టు అర్థం.

'మీరు కాబోయే భార్యాభర్తలు.... ఇక నిశ్చింతగా ఉండండి' అని అర్థం.

నిశ్చితార్థం అయినప్పటి నుంచి హిమజ, వరుణ్‌ల సెల్‌ఫోన్ సరస సంభాషణలు... విరహ గీతాలు...

హిమజ, వరుణ్‌లు 'కర్నూల్' నుంచి 'మహా

Story

నంది' వెళ్ళామని, పెద్దల అంగీకారంతో బైక్ మీద రయ్‌మంటూ బయల్దేరారు.

బైక్ 'ఓర్వకల్లు' దాటిందో లేదో ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నాయి రాబోయే వర్షానికి సూచనగా... వరుణ్ వంద కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్నాడు. హిమజ తన రెండు చేతుల్తో అతణ్ణి గట్టిగా పట్టుకుని కూర్చుంది. ఆమె ఎత్తులు అతని వీపుభాగాన్ని మత్తుగా తాకుతూ మెత్తగా చిత్తు చేస్తున్నాయి. అతనిలో కోర్కెల నాగు బుసకొట్టింది. కసిగా ఆమెని నలిపేయాలనిపించింది. కానీ బిడియం... అనువుగాని ప్రదేశం... 'నంద్యాల' సమీపిస్తున్నంతలో జోరున వర్షం.

క్షణాల్లో ఇద్దరూ తడిసి ముద్దయ్యారు. బైక్‌ని ఓ చెట్టు కింద ఆపి దిగారు. అంత చలిలోనూ వారిరువురిలో విరహపు ఆవిరులు... ఒకర్నొకరు చూపులతో కాల్చుకు తింటున్నారు.

''హిమా...! నీకిప్పుడు ఏం గుర్తుకొస్తోంది...?!'' ఆశగా అడిగాడు వరుణ్.

''వేడి వేడి మొక్కజొన్న పొత్తులు...!'' అంది హిమజ.

''ఇంకా....?! కొంటెగా ప్రశ్నించాడు.

''ఈ వర్షం సాక్షిగా... అంటూ ఇద్దరం చెట్టా పట్టాలేసుకుని తిరుగుతూ తడిసి ముద్దవ్వాల నిపిస్తోంది'' అన్నాడు అంతే కొంటెగా...

''తడిసి ముద్దయితే అంత ముద్దాండీ...?!'' అమాయకంగా అడిగింది.

''వూ.... నువ్విప్పుడు ఎంత ముద్దొస్తున్నావో తెలుసా?!

''ఎంత...?!''

''ఇంత...'' అంటూ ఆమెని గట్టిగా వాటేసుకున్నాడు వరుణ్.

అవాక్కై చూస్తుండి పోయింది హిమజ.

ఆమెకి ఎలక్ట్రికల్ షాక్ తగిలినట్టయ్యింది. ఆ వెచ్చదనపు స్పర్శలో ఆమె కళ్లు అరమోడ్పు లయ్యాయి.

అతను కూడా.... అతనిలాలేడు.... ఒక రసహృదయుడిలా, రసిక ప్రియుడిలా ఉన్నాడు. ఉన్నట్టుండి ఆమె 'స్ట్రాబెర్రీ' లాంటి పెదాల్ని చుంబించాడు.

ఆమెలో తీవ్ర సంచలనం... ఎదలు రెండూ ఎగసెగసి పడుతున్నాయి. అంతలోనే ఆమెకి తప్పు చేస్తున్నానన్న భావన రావడంతో సున్నితంగా అతన్నుంచి విడివడింది. సిగ్గుతో అటు తిరిగి నిలబడింది.

ఆమెనే ఆశగా, ఆబగా చూస్తున్నాడు వరుణ్.

హఠాత్తుగా దిక్కులు పిక్కటిల్లేలా ఉరుములు...

భయంతో అతణ్ణి లతలా అల్లుకుంది హిమజ తటిల్లతై.....!

తన బిగి కౌగిలిలో మరింత గట్టిగా బంధించాడు వరుణ్.

''ఏయ్.... ఎందుకంత భయం... చెంత నేనున్నాను కదా....?!'' అని ఆమె చుబుకాన్ని కుడి చేత్తో పైకి లేపి, మరోసారి పెదాలపై ముద్దుల ముద్రవేశాడు. వర్షం జోరు తగ్గింది. మళ్లీ ఇద్దరూ బయల్దేరారు. బైక్ మీద వెళ్తోంటో ఆ చల్లనిగాలికి తడిసిన శరీరాలు వింత అనుభూతికి గురవు తున్నాయి.

అయిదు నిమిషాల్లో 'నంద్యాల' చేరుకునేంతలో మళ్లీ కుండపోత వర్షం.

ఈసారి బైక్ ఆపకుండానే ముందుకు ఉరికించాడు వరుణ్.

చీకట్లు అలుముకున్నాయి. టవునంతా విద్యుద్దీపాల వెలుగులో కొత్త పెళ్లి కూతురిలా మెరిసిపోతోంది.

బైక్‌ని ఓ లాడ్జి ముందు ఆపి, అందులో ఓ గది అద్దెకు తీసుకున్నాడు వరుణ్. ఇద్దరూ గదిలో కెళ్లారు. వరుణ్ లైటూ, ఫ్యాను వేశాడు. బిడియంతో, చలి వణుకుతో ముడుచుకుని నిలుచుంది హిమజ.


అతను షర్ట్ విప్పి హ్యాంగర్‌కి తగిలించాడు. బనియన్ తీసి ఓ పక్కకి పడేశాడు. ఓరకంట అతన్నే గమనిస్తోంది హిమజ.

అందగాడు.... ఆరడుగుల ఆజానుబాహుడు... అర్ధనగ్నంగా తెల్లగా, బలిష్ఠంగా మెరిసి పోతున్నాడు. అతని విశాల వక్షస్థలం మీద ఏపుగా పెరిగిన గడ్డిలా వున్న నల్లటి రింగుల వెంట్రుకలు... ఆమె గొంతు తడారిపోయేలా చేస్తున్నాయి.... చిలిపిగా అల్లరి పెడుతున్నాయి. ఆ చలిలో, వెచ్చని అతని కౌగిలిలో ఒదిగిపోవాలన్న కాంక్ష ఆమెలో ఎక్కువయ్యింది. అతని స్థితి కూడా దాదాపుగా అంతే.

పాల నురగలాంటి తెల్లని శరీరం... గుండ్రటి కళ్లు... స్ట్రాబెర్రీ లాంటి చిన్ని పెదాలు.... యాపిల్‌లా ఊరించే బుగ్గలు... హిమగిరిని తలపించే స్తనద్వయం... హిమజ సొంతం...

వాతావరణం చల్లగా, ఆహ్లాదంగా ఉంది. వెంటిలేటర్ లోంచి వీస్తున్న ఈదురు గాలికి కర్టెన్లు తెరచాపల్లా కదులుతున్నాయి.

అతడి మదిలో ఉవ్వెత్తున ఎగిసి పడుతోన్న భావ ప్రకంపనలు... తెల్లటి చీరలో...



అందాలన్నీ బహిర్గతం అవుతోంటే అనాచ్ఛాదితంగా ఉన్న పైటను సరిచేసుకుంటోంది హిమజ.

అతను మంత్ర ముగ్ధుడై కళ్లార్పకుండా చూస్తున్నాడు.

ఏ సాగరకన్యో సరసానికి బయల్దేరి వచ్చినట్టుంది.

ఇద్దరూ తడితడిగా... పొడిపొడిగా...

వరుణ్‌లో కాంక్ష బలమై అతణ్ణి బలహీనుడ్ని చేస్తోంది.

ఎక్కడో ట్రాన్స్‌ఫార్మర్ పేలిన చప్పుడు... ఉలిక్కిపడింది హిమజ.

కరెంటు పోయింది... గదంతా చీకటి... మెరుపులకు మాత్రం అప్పుడప్పుడూ గదిలో వెలుగు పరుచుకుంటోంది.

అంధకారం అలుముకున్న ఆ గదిలో యిద్దరూ బందీలయ్యారు....

హఠాత్తుగా పిడుగుపాటు శబ్దం... అమాంతం వచ్చి అతని మీద పడింది హిమజ.

చల్లని చీర.... వెచ్చని శరీరం... విద్యుద్ఘాతం తగిలిన వాడిలా సలసలా మాడిపోయాడు వరుణ్. ఆ స్పర్శకు ఆమె తనువు ప్రతి అణువులోనూ విరహపు గిలిగింతలు... ఆమె ప్రధాన కేంద్రాలన్నీ అతడి వేళ్ల స్పర్శతో కదం తొక్కుతున్నాయి. కోర్కెల వాగుకి గండి పడింది. పర్యవసానం... మన్మధ బాణం... మదన తాపం... వలపుల వరద.... మరింత గట్టిగా గుండెలకి హత్తుకుని అధ

రాళ్ని అందుకున్నాడు వరుణ్.

ఇద్దరూ మంచాన్ని ఆక్రమించుకున్నారు. ఆమె ఆపాదమస్తకాన్నీ తడుముతూ, ముద్దులతో ముంచెత్తుతున్నాడు. ఒడ్డున పడ్డ చేపపిల్లలా హిమజ గిలగిలా కొట్టుకుంటోంది. ఆమె కళ్లలో అవ్యక్తానుభూతి.... అతనిమదిలో అలౌకికానందం... ఆ యిద్దరిలో యవ్వనపు వేడి, వాడి ఉన్నాయి. తీయటి మూలుగులు, వెచ్చటి నిట్టూర్పులతో ఆ గది నిండిపోయింది.

***

డోర్ నాకింగ్ సౌండ్ వినిపించడంతో ఈ లోకంలోకి వచ్చాడు వరుణ్.

''ఎక్స్‌క్యూజ్‌మీ...!'' గది అవతల ఎవరిదో ఆడ గొంతు.

''యస్... కమిన్..!'' అన్నాడు సీట్లో కూర్చుంటూ వరుణ్.

వెంటనే తలుపు తెరుచుకుంది. ఓ పాతికేళ్ల సుందరి లోపలికి అడుగు పెట్టింది.

అవాక్కై చూస్తూ, ఆమె అందాల్ని ఆస్వాదిస్తున్నాడు వరుణ్.

''ఎక్స్‌క్యూజ్ మీ సార్...!'' అని ఆమె స్వరం పెంచడంతో ఉలిక్కిపడ్డాడు వరుణ్.

''ఆ.... ఆ... చెప్పండి..!'' అన్నాడు గ్లాసులోని మంచినీళ్లు గటగటా తాగేస్తూ...

''నా పేరు రమ్య.... మీ ఆఫీస్‌లో స్టెనో పోస్ట్ ఖాళీ ఉందని తెలిసీ...'' అని వరుణ్ కళ్లలోకి సూటిగా చూసి తలదించుకుంది.

ఆ చూపుల తాకిడికి అసలే హిమజ స్మృతుల ఒరిపిడిలో ఉన్న వరుణ్ మరింత రాపిడికి గురయ్యాడు.

''కూ.... కూర్చోండి....!'' అన్నాడు తత్తరపాటుగా.

''థాంక్యూ సార్...!'' అని ఒయ్యారంగా కూర్చుంది రమ్య. తన పర్సనల్ ఫైల్‌ని అతనికి అందించింది.

ఫైల్లోని పేపర్స్‌ని తిరగేస్తూనే ఆమెని ఫైల్ చాటు నుంచి ఆబగా చూస్తున్నాడు వరుణ్.

''గుడ్... మంచి ఎక్స్‌పీరియన్స్ ఉందే...!'' అన్నాడు సన్నగా నవ్వుతూ.

''అవును సార్... ఎంత అనుభవం ఉండి ఏం లాభమండీ.... మీ లాంటి అందమైన బాస్ దొరకాలి కదా...'' అని అతనివైపు ఆశగా చూసింది.

''అఫ్‌కోర్స్...!'' అని నవ్వాడు వరుణ్.

''మీరు కాదనకుండా అవకాశం యిస్తే... మిమ్మల్ని తృప్తి పరచగలనన్న నమ్మకం నాకుంది సార్...!'' హస్కీగా అంది రమ్య,

ఆమె చూపులకీ, మాటలకీ అతను మతి తప్పుతున్నాడు. గతి తప్పుతున్నాడు.

''ఓ...కే... మీ బయోడేటాలో మీ సెల్ ఫోన్ నెంబర్ ఉంది కదా... వన్ వీక్‌లో మీకే విషయం కాల్ చేసి చెప్తాం...!'' అన్నాడు కుర్చీల్లోంచి లేచి నిల్చబడుతూ... కానీ రమ్య అలాగే కూర్చుని ఉంది.

''యు మే గో నౌ...!'' అన్నాడు.

కదల లేక కదిలింది రమ్య.

దీర్ఘంగా నిట్టూర్చాడు వరుణ్.

***

డాబా మీద వడియాలు పెడుతోంది హిమజ. ఆమె సెల్ ఫోన్ రింగయ్యింది.

''హలో...!'' అంది హిమజ వడియాలు పెడుతూనే...

''హిమా... నేను...!'' నీరసంగా అన్నాడు వరుణ్.

''ఏమైందండీ...?'' కంగారుగా అడిగింది హిమజ.

''రెండ్రోజుల నుంచి చలిజ్వరం హిమా...!''

''అయ్యో.... డాక్టర్ దగ్గరకి వెళ్లలేకపోయారా...?!''

''వెళ్లొచ్చాను. కానీ తగ్గలేదు...!'' మరింత నీరసంగా అన్నాడు వరుణ్.

''మీకు హోటల్ ఫుడ్డు పడలేదండీ...!''

అంతే... అమాంతం ఆమెని అల్లుకుపోయాడు వరుణ్. పెదాలతో పెదాల్ని కలిపాడు. పంటితో ఆమె పెదాల్ని కసిగా కొరుకుతోంటే, ఓపలేని తీపిబాధతో ఆమె అతడ్ని మరింత గాఢంగా గుండెలకి హత్తుకుంది. ఆమె యవ్వనగిరుల మధ్య అతడి నాసిక నర్తిస్తోంది. రసక్రీడకి సన్నద్ధుడౌ తున్నాడు వరుణ్. ఇంతలో అతని జేబులో ఉన్న సెల్‌ఫోన్ రింగయ్యింది.

''ఏమో..... నాకసలేమీ అర్థం కావడం లేదు...!''

''మీరేం బాధ పడకండి... నేను వెంటనే బయల్దేరి వస్తున్నాను...''

''అలాగే... మరి పిల్లలు...!!''

''పిల్లలెందుకండీ... వేసవి సెలవులే కదా...!''

''సరే... నువ్వు తొందరగా వచ్చెయ్ హిమా....!''

''వూ... రాత్రి కంతా వచ్చేస్తానండీ...!'' అంది హిమజ.

***

ఆటో దిగి కంగారుగా ఇంట్లోకి అడుగు పెట్టింది హిమజ.

''ఏవండీ... ఏవండీ....'' అంటూ లోపలికొస్తూ, భర్త కోసం ఇల్లంతా కలియజూస్తోంది.

అమాంతం వెనుక నుంచి వచ్చి ఆమెని ఒడిసి పట్టుకున్నాడు వరుణ్.

''ఎలా వుందండీ... మీ జ్వరం?!'' ప్రశ్నార్థకంగా చూసింది హిమజ.

''జ్వరమా...?!' ఎవరికి హిమా....?!'' అమాయకంగా అడిగాడు వరుణ్.

''మీకే కదండీ... అందుకేగా ఉన్న పళంగా ఊడిపడిందీ!''

పగలబడి నవ్వాడు వరుణ్. ఇంకా అర్థం కానట్టు, అయోమయంగా భర్తనే చూస్తోంది హిమజ.

''పిచ్చి హిమా... జ్వరవంతా ఉత్తుత్తిదే...!'' కొంటెగా నవ్వుతూ, కన్ను గీటాడు వరుణ్.

''ఏంటీ... ఇంత పచ్చి అబద్ధమా...?!'' కొంచెం కోపంగా అంది హిమజ.

''జ్వరం అబద్ధమే కానీ... నువ్వు నిజం... నీ జ్ఞాపకాలు నిజం...

నీ ప్రేమ నిజం.... నీ అనుభూతులు నిజం...''

''చాల్లెండి మీ నిజాల లిస్టు...!''

''కాదు హిమా....! నువ్వు లేవు... దాంతో నేనూ లేనట్టే అయిపోయాను. ఒంటరితనం భరించలేకపోయాను. పిచ్చి పట్టినట్టు తయారయ్యాను...''

''పది రోజులకే...?!''

''పక్కన నువ్వు లేకుంటే నాకు అస్సలు నిద్ర పట్టదని నీకు తెలుసుకదా హిమా... అందుకనీ...!''

''అందుకని... అబద్ధమాడి నన్ను రప్పిస్తారా...?!''

''ఆఫీసు పనుల్లో బిజీ.... ఒంటరితనంతో బోర్... అందుకే జ్వరం సాకు తప్పలేదు... సారీ హిమా...!'' అన్నాడు వరుణ్ సిన్సియర్‌గా.

''అబద్ధాల కోరు...'' అంది చిలిపిగా హిమజ.... అతని జుట్టుని చెరిపేస్తూ....

అంతే... అమాంతం ఆమెని అల్లుకుపోయాడు వరుణ్. పెదాలతో పెదాల్ని కలిపాడు. పంటితో ఆమె పెదాల్ని కసిగా కొరుకుతోంటే, ఓపలేని తీపి బాధతో ఆమె అతడ్ని మరింత గాఢంగా గుండెలకి హత్తుకుంది. ఆమె యవ్వనగిరుల మధ్య అతడి నాసిక నర్తిస్తోంది. రసక్రీడకి సన్నద్ధుడౌ తున్నాడు వరుణ్. ఇంతలో అతని జేబులో ఉన్న సెల్‌ఫోన్ రింగయ్యింది.

విసుక్కుంటూనే లిఫ్ట్ చేసి ''హలో...!'' అన్నాడు వరుణ్.

''ది సీజ్ రమ్య.... ఐ వాంట్...!'' ఏదో ఇంకా చెప్తోంటే...

''సారీ రాంగ్ నెంబర్...'' అని లైన్ కట్‌చేసి మళ్లీ రింగవకుండా ఏకంగా సెల్ స్విచ్ ఆఫ్ చేశాడు.

''ఎవరూ...?!'' అనుమానంగా కాదు మామూలుగానే అడిగింది హిమజ.

''ఏదో రాంగ్ నెంబర్ లే... లీవిట్...!'' అన్నాడు వరుణ్...

''అలాగా...!'' అంది.

''వూ...'' అని మళ్లీ సౌందర్యాన్వేషణలో మునిగిపోయాడు వరుణ్.

''రంభలాంటి రైట్ నెంబర్‌వి నువ్వొచ్చాక ఇక రాంగ్ నెంబర్స్‌లతో నాకేం పనుంటుంది మహీ...!'' స్వగతంగా అనుకుని సరస యాత్రలో ముందుకు సాగిపోయాడు వరుణ్.

*

చిరునామా:
సాహిత్య ప్రకాశ్,
16-7-813/6, వినాయక వీధి,
న్యూమలక్‌పేట, హైదరాబాద్ - 500 024.
సెల్ నెం: 94402 89176.